శ్రీ

మట్టిగుంట

పాండురంగశతకము

13512

గ్రంథకర్త

అరిగొండ శ్రీనివాసకవి

శ్రీపాండురంగాయ నమః.

శ్రీ

మట్లిగుంట

పాండురంగశతకము

దశావతార, శ్రీమద్రామాయణకథాపరిచరము

లీలావృత్తనిబద్ధము

గ్రంథకర్త

అరిగొండ శ్రీనివాసకవి

మట్లిగుంట - ఏర్పేడుపోష్టు, చిత్తూరుజిల్లా.

1944

కాపిరైట్

వెల రు. 0-8-0

ప్రథమముద్రణము
500 ప్రతులు

చంద్రికా ముద్రాశాల,
గుంటూరు.

శ్రీగురుభ్యో నమః

ఉపోద్ఘాతము

శ్రీమ దఖిలాండకోటి బ్రహ్మాండనాయకుండును, ఆది మధ్యాంతరహితుండును, అనంతకల్యాణగుణగణవిశిష్టుండును, ఆపద్బాంధవుండును, దయాసముద్రుండును, దీనజనరక్షాదక్షుండును, జగద్రక్షకుండును, ఆదినారాయణుం డైన శ్రీమహావిష్ణువు కృత, త్రేత, ద్వాపరయుగంబులం దెన్నియో దివ్యావతారంబు లెత్తి, ఆయా యవతారంబుల కనువగు నామంబులచే, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించి, ధర్మసంస్థాపన మొనర్చినది సర్వవేదపురాణేతిహాసంబులు ఘోషించుచున్నయవి.

పైమూడు యుగంబులందు నాదివ్యమూర్తియొక్క యావతారనామంబులను ఈకలియుగంబునం దేయేభక్తుడు ఏ యే నామరూపంబులచే నిశ్చలభక్తి గొని ధ్యానించెనో ఆయా నామరూపంబుల ప్రత్యక్షంబై యాభక్తునియాపదల బాపి రక్షించియుండుట యఖిలలోకవేద్యమై యున్నయది.

కలియుగాదిని పుండరీకుడనెడిభక్తు నుద్ధరింపగోరి, భక్తవత్సలుం డైనయాపుండరీకాక్షుండు పాండురంగ డనెడినామంబున పండరీపురంబున వెలసి, జ్ఞానదేవ, నామదేవ, ఘోరా కుంభార, తుకారామ, తులసీదాస, సక్కుబాయి, మీరా బాయి, జ్ఞానోబాయి, గోమాబాయి, ఇత్యాదిభక్తుల రక్షించినది ముల్లోకములందు నిర్వివాదాంశము

అట్టిపాండురంగనికి, సమస్తపాపహరణం బైనచంద్రభాగానదీపశ్చిమతీరంబున వెలయుపండరీపురంబున దీర్ఘకాలం బుండుటచే విసుగు జనించి, కలిమాయలకు జిక్కి, భక్తివిహీనులై, భక్తులు తన్ను వెదకికొని తనచెంతకు రానందుచే, పండరీపురంబును బాసి, తానే భక్తులకు వెదకికొనుచు, సకలలోకసంచారియై వచ్చి, మద్గ్రామం బగుమట్టిగుంటపురిని (వటగర్తపురిని) నిజభక్తభజన సంకీర్తనంబును విని సంతసించి తద్గ్రామంబే తనకు శరణంబని తలంచి, నిలచెగాబోలు ననియే నాదృఢవిశ్వాసము. ఇట్టిపరమపురుషుం డగు శ్రీపాండురంగడు మద్గ్రామంబున వెలసినదాడి జరిగినవృత్తాంతము ఏతచ్ఛతకమున వివరించినాడ.

శతకనిర్మాణహేతువు:—

ఒక్కనాడు, మద్గ్రామవాసియగు శ్రీపాండురంగని మాహాత్మ్యమును పద్యగద్యరూపమున వ్రాయసంకల్పించితిని. నాటిమధ్యాహ్నము మజ్జనభోజనాదు లొనర్చి నిదురించుసమయమున మద్గ్రామ నివాసియు, బ్రాహ్మణోత్తముడగు బ్ర. వే. పత్తంగి రాఘవాచార్యులవారి వలె స్వప్నంబున గానవచ్చి, "నీసంకల్పము పవిత్రమైన దనియు, శుభదాయకమైన దనియు," చెప్పి మఱియు నిట్లనియె.

నీవు రచింప బూనినస్వామిమహాత్త్వంబును, పద్యగద్యములుగా వ్రాసినచో పండితులకేగాని, పామరులకును సులభవేద్యము కాదనియు, తన్మాహాత్మ్యంబును ఆబాలగోపాలమున కర్థమగునట్లు లీలావృత్తములతో నొకశతకంబుగ వ్రాయుమని వాక్రుచ్చెను. అంత నేను మేల్కొంటి.

ఇట్లు మేల్కాని యిది యంతయు శ్రీపాండురంగని మహత్త్వమని దీర్ఘాలోచనపరుడనై యున్నతరి నీశతకాదిని లిఖింపబడిన ఐదు ప్రార్థనపద్యములు నట్టు లేకుండా మదగ్రిస నాగ్రముననుండి బయలువెడలెను. వెంటనే వాటిని వ్రాసి, కొలది దినములకే యీశతకంబును పూర్తిగావించితిని.

నేను వ్రాయబూనినయీశతకంబున వ్రాసినవృత్తముల నప్పటికప్పుడే సవరించుచు రేయింబవళ్ళు నాయొద్దనే యుండి ఏతచ్ఛతకమునకు తోడ్పడిన పల్నాటికవిసోదరులలో మధ్యములును, కవులును, పరమపౌరాణికులును, నగు బ్రి. శ్రీ కన్నెగంటి చినలింగాచార్యులవారైన నామిత్రునకు సంతాన, సౌభాగ్య, ధన, కనక, వాహనాద్యష్టైశ్వర్యములు శ్రీవిఠలు డొసంగి ప్రోచుగాత.

ఈశతకమును, సాంగోపాంగముగ విని, ఆనందించి, నన్నభినందించియు, ఏతచ్ఛతకము నచ్చొత్తించుటకు పదేపదే నన్ను ప్రోత్సహించుచు వచ్చిన, గుంటూరు క్రొత్తపేట వాస్తవ్యులును, పౌరాణిక పితామహులునునగు బ్రి॥గరికిపాటి లక్ష్మీనరసింహశాస్త్రుల వారికిని, క్రొత్తపేట ఆర్యవైశ్యభక్త సంఘమునకును, తత్సాంఘిక ప్రముఖులగు, కాకుమాను సూర్యనారాయణరావు గారికిని, వేమా వెంకటసుబ్బారావు గారికిని, ముప్పిరిశెట్టి పుల్లారావుగారికిని నాకృతజ్ఞతను దెలుపుకొనుచున్నాను.

ఇట్లు
బుధజనవిధేయుండు
అరిగొండ శ్రీనివాసకవి.

శ్రీపాండురంగాయ నమః

శ్రీ పాండురంగ స్తోత్రము

మోహనరాగము - ఆదితాళము

(నమో హిందుమాతా మాతా నమో జగన్మాతా) అనువాదిరి

పల్లవి

నమో పాండురంగా, రంగా నమో భాసురాంగ ||న||

అనుపల్లవి

రమాధవా నీ, సమాన మెవరు, వ
శమా నిను పొగడ, జై సత్సంగా ||న||

చరణము

కరుణాకరుడవు - ఘనగాత్రుండవు
కరివరదుండవు - గరుడగమనుడవు
సురమునినుతుడవు - శుభదాయకుడవు
పరమాత్ముండవు - భక్తపాలుడవు.

మి. నిరతంబును, నీ - చరణయుగ్మమును
స్మరియించెద మం - దరగిరిధర హరి
ధరణి మఱ్ఱిగుంట - ధామ నీపద
దాసుండను శ్రీని - వాసుడను జై... ||న||

శ్రీ పాండురంగాయ నమః

శ్రీ మట్టిగుంట పాండురంగశతకము

ప్రార్థన

1 శ్రీకరా విశ్వేశ్వరా - గోవింద -
సిరు లిచ్చి నను గావరా,
సాకేతనగరేశ్వరా - భవభంగ -
జై విఠల్ పాండురంగా.

2 దేవాదిదేవ దేవా - మాధవా -
దివ్యన్మహానుభావా
భావభవజనక రావా - నను గావ -
పాహి జై పాండురంగా

3 గోపీమనోనాయకా - నీలాంగ -
గోవర్ధనోద్ధారకా
ప్రాపు నీవే నాయకా - రుక్మిణీ -
ప్రాణేశ పాండురంగా

4 భక్తవత్సలుడవయ్యా - ముక్తికిని -
బాట నీవే గదయ్యా
శక్తి గలవాడవయ్యా - నిను జెప్ప -
శక్యమా పాండురంగా

5 శ్రీధరా కరుణాకరా - నీపాద -
సేవ జేసెద గావరా
మాధవా మరువకుమురా - కేల్ మోడ్తు -
మహనీయ పాండురంగా.

విఘ్నేశ్వర ప్రార్థన

6 శివునిసుత గణనాయకా - వల్లభా -
చిత్తచోరవినాయకా
భువి నాకృతిని గావరా - యని హస్తి -
ముఖు గొల్తు పాండురంగా

సరస్వతీ ప్రార్థన

7 కమలసంభవుని కాంతన్ - నాహృదయ -
కమలమందున దలంతున్
విమలపైతగు మత్కృతిన్ - దనకృపన్ -
వెలయింప పాండురంగా.

సంస్కృతకవిస్తుతి

౮ వాల్మీకి వ్యాసమునులన్ - భోజకవి -
వర్యకాళీదాసులన్
తాల్మిచే భర్తృహరినిన్ - మనసార -
దలతు జై పాండురంగా.

ఆంధ్రకవిస్తుతి

9 నన్నయ్యభట్టారకున్ - కవితిక్క -
నను శంభుదాసు కవినిన్
సన్నుతుడు శ్రీనాథునిన్ - పోతనన్ -
స్మరియింతు పాండురంగా.

సంగీతగురుస్తుతి

10 భూరిగానకళానిధిఁ - సుజ్ఞాన -
భూషణుండైన లక్ష్మీ
నారాయణప్ప గురునిఁ - నామనము -
నఁ దలతు పాండురంగా.

సుకవిస్తుతి

11 ఘనులైన సూరిజనులు - దీనిలో -
గానుపించిన లోసులు
విసిచినను ముందుగాను - సవరింతు -
విశ్వాత్మ పాండురంగా.

కుకవినింద

12 దొడ్డకవిలక్షణములన్ - తెలియకనె -
దోషముల కుకవి యెన్నుఁ
"గొడ్డురాలుకు దెలియునే - పసిబిడ్డ -
గోడు" జై పాండురంగా.

పురస్థలము

13 చిత్తూరుమండలమున - కాళహ -
స్తికి జలేశునిదిక్కున
పత్తనము మరిగుంటనా - విలసిల్లు -
పాహి జై పాండురంగా.

14 పురము పూర్వాపరములన్ - వెల్గొందు -
భువిపుణ్యతీర్థంబులా
వరకాళహస్తి యనియు - తిరుపతియు -
వరద జై పాండురంగా

15 యామ్యమున స్వర్ణముఖియు - సుక్షేత్రము -
నందు మళయాళగురుని
కామ్యప్రదంబైనవాక్ - పాశ్రమము -
గలవు జై పాండురంగా.

పురవర్ణన

16 భూదేవి కొక్క బొట్టు - విదురైన -
భూసురుల కునికిపట్టు
యాదవులకాటపట్టు - మరిగుంట -
యూర జై పాండురంగా

17 పగవారు చెలరేగిన - చలపట్టి -
పగదీర్చుకొనువారురా
మగవారు తెలిసికొనరా - మరిగుంట -
మగవారు పాండురంగా

18 పతిభక్తి గలసుమతులు - రుక్మిణీ -
పతిని ధ్యానించుసతులు
అతిరూపవతులు గలరు - మరిగుంట -
యందు జై పాండురంగా

19 మఱికోన నెక్కినపుడు - భామినులు.
మనములం దందు రెపుడు
మఱిగుంటవాస విఠలా - మమ్మేలు -
మా యంచు పాండురంగా

20 ద్వాపరంబున ద్వారకా - గోపికా -
తనుజులకు నునికిపట్టు
ఈపట్ల గోపికలకు - మఱిగుంట -
రే యునికి పాండురంగా

21 హరికృష్ణశ్రీనివాసా - యన గోపి -
కాళితో క్రీడింపవా
మఱిగుంట శ్రీనివాసా - గోపికల -
మరువకుర పాండురంగా

22 జయరమాలోల రంగా - గోవింద -
జయ కృపాపాంగరంగా
జయ భాసురాంగరంగా - మఱిగుంట -
జై విఠల్ పాండురంగా.

క వి వం శా వ ళి

23 మఱిగుంటజనపదుండ - నీధ్యాన -
మహితుండ బుధహితుండ
అరిగొండవంశజుండ - శ్రీనివా -
సాఖ్యుండ పాండురంగా.

పి తా మ హు డు

24 అరిగొండవంశాబ్ధికిఁ - రాకాసు -
ధాంశుండు పుల్లయ్యనా
మరుదంశసంభవుండు - మత్పితా -
మహుండు జై పాండురంగా

25 అశ్వరాజంబు నెక్కి - కాశహా -
స్త్యధిపుసన్నిధి మంత్రినై
విశ్వవిఖ్యాతుడయ్యె - మాతాత -
విశ్వాత్మ పాండురంగా

26 అమ్మహాతునకు పుత్రులు - ముగురుగల -
రందు రెండవసుతుండు
సమ్మతుడు కాశప్పనా - బరగు జన -
సమ్మతుడు పాండురంగా.

జ న ని జ న కు లు

27 అతిథిజనకల్పవల్లి - సాధ్వి వే -
రమ్మ నను గన్నతల్లి
అతిశాంతసత్యమూర్తి - కాశప్ప -
యా తండ్రి పాండురంగా

సోదరసోదరీమణులు

28 నతజనుల్ మద్గురులకు - పుత్రులము -
నల్వురము పుత్రీమణుల్
పతితపావననల్వురు - గేరు గుణ -
వతులు జై పాండురంగా.

ప్రథమాగ్రజుడు

29 అందరికి నగ్రజుండు - నారాయ -
ణాఖ్యుండు సద్గుణుండు
ఇందుసన్నిభయశుండు - నీభక్త -
హితుడు జై పాండురంగా

30 ధర్మస్వరూపఘనుడు - నాయన్న -
తతశాంతసత్యరతుడు
నిర్మలాంతఃకరణుడు - నిను గొల్పు -
నిశ్చలుడు పాండురంగా

31 భోజనమడన బరగిన - నాయన్న -
బుధకల్పభూజ మనగా
రాజాంశజుండనంగ - నుతికెక్కె -
రా విఠల్ పాండురంగా

32 హరికి సిరి కూర్మితోడ - భార్యయై -
నట్లు మా పెద్దన్నకును
తరుణి మంగమ్మ యమ్యె - భార్యగా -
తగ విఠల్ పాండురంగా.

ద్వితీయాగ్రజుడు

33 బలరామకృష్ణులనగా - నీవు ద్వా -
పరమునను బుట్టి తనఘా
కలి రామకృష్ణాఖ్య నా - చిన్నన్న -
గానైతి పాండురంగా

34 పతిభక్తి గలసుశీలా - నాచిన్న -
వదినె రమణమ్మ చాలా
అతిశాంతగుణవిశాలా - నిత్యక -
ళ్యాణ జై పాండురంగా

35 ఇందిరా రమణియనా నా - చినవదినె -
నెంతని నుతింపగలరా
వందనంబులు జేతురా - యాతల్లి -
పదములకు పాండురంగా.

ధర్మపత్ని

36 దివ్యగుణరత్నమాలా - నామనసు -
తెలిసి వర్తించుబాలా
భవ్యసద్భక్తిశీలా - కన్నమ్మ -
భార్యయా పాండురంగా.

అనుజుడు

37 అలరామచంద్రసముడు - నాతమ్ము -
డౌరామమూర్తి ఘనుడు
బలధైర్యశౌర్యయుతుడు - నీపాద -
భక్తుండు పాండురంగా.

38 అరిజనభయంకరుండు - నాతమ్ము -
డగురామమూర్తి కరము
కరమొప్పగా ధనమ్ము - వరభార్య -
గానయ్యె పాండురంగా

39 శ్యామసుందరశరీర - శుభకరా -
యజ్ఞేశ విశ్వంభరా
మామనోంబుజభాస్కరా - మాం పాహి -
మఱిగుంట పాండురంగా.

సంపాదితగ్రామములు

40 ధర నిసుకతాగేలికో - బాకు సీ -
తారామపేట వివియుత
మఱిగుంట, యలవెంకటా, పురములును
మావిరా పాండురంగా

41 ఈపత్తనంబులకును - మేము పృ -
థ్వీశులుగ బరగుటకును
నీపరమకృపయేకదా - కారణము -
నిఖిలేశ పాండురంగా

42 నిగమార్థసారధీర - సువిచార -
నిర్ద్వంద్వ నిర్వికారా
ఖగగ నవనీతచోరా - సాకార -
కరుణాత్మ పాండురంగా.

దశావతారములు

మ త్స్య వ తా ర ము

43 చేపవై జలధి జొచ్చి - సోమకుని -
జీల్చి వేదములు దెచ్చి
తాప మార్పితి వేధకుఁ - మత్స్యావ -
తార జై పాండురంగా.

కూ ర్మ వ తా ర ము

44 సురలు రాక్షసులు గలిసి - క్షీరాబ్ధి -
సుధకునై మథియించగా
తరిగొండ ధరియించితీ - కూర్మావ -
తార జై పాండురంగా.

వ రా హా వ తా ర ము

45 ధరణి చాపగను జుట్టి - జలధిలో -
దాగ హేమాక్షు బట్టి
తరిమి పడగొట్టినట్టి - వరాహావ -
తార జై పాండురంగా.

వరసింహావతారము

46 పరమభాగవతోత్తముఁ - బ్రహ్లాదు -
బాలింప హేమకశిపుఁ
దరిజూచి బొరిగొంటివో - నృసింహావ -
తార జై పాండురంగా.

వామనావతారము

47 బలిని పాదత్రయంబుఁ - యాచించి -
పాతాళలోకమునకుఁ
అలుకమై వరని ద్రొక్కుఁ - వామనుడ -
వైన జై పాండురంగా.

వరశురామావతారము

48 ముయ్యేడుమార్లు దిరిగి - రాజన్య -
మూర్ధంబులెల్ల దరిగి
అయ్యాగ్నిసుతున కొరగు - పరశురా -
మాఖ్య జై పాండురంగా

శ్రీరామావతారము

49 కౌసల్య కాత్మజుడవై - దశకంఠు -
ఖండించి మునినుతుడవై
దాసహృద్వాసి వైతి - రామావ -
తార జై పాండురంగా.

కృ ష్ణా వ తా ర ము

50 ద్వాపరయుగంబునందు - శిశుపాల -
దంతవక్త్రుల గూల్చితా
ద్రౌపదీమానరక్షా - కృష్ణావ -
తార జై పాండురంగా.

బౌ ద్ధా వ తా ర ము

51 జగతి మాయాదేవికి - జన్మించి -
జనముల కహింసావిధిగా
తగ బోధజేసి తౌరా - బౌద్ధావ -
తార జై పాండురంగా.

క ల్క్య వ తా ర ము

52 ఖలుల బొలియింప నెంచి - మఱిగుంట -
గ్రామమునందునను నిలిచి
కలికిగా మదిని దలచి - వెలయుమ -
త్కల్యాణ పాండురంగా.

53 శరణు మహాత్మ్యరంగా - నీ కిదే -
శరణు దుర్గర్వభంగా
శరణు శ్యామాంగరంగా - పండరీ -
శ్వర శరణు పాండురంగా.

శ్రీ పాండురంగస్వామి

మట్టిగుంట పురిలో ప్రవేశించుట

54 పదియుతొమ్మిదివందలకు - గడిచి ము -
ప్పది దాటి యటుమీదటన్
గదియునారవయేటను - నీమహిమ -
గాంచితిమి పాండురంగా.

55 గొల్లయిండ్లను వెతకుచు - నీ కొరకు -
గుడిసెనైన లభింపకన్
గొల్లయిండ్లను జేరితొ - మామట్టి -
గుంట కో పాండురంగా.

56 కులపక్షపాతి వనుచు - నా కొరకు -
గురుతు కన్పడె నీయెడన్
ఇల గొల్లలను కలయగా - మరిగుంట -
నీ వుంట పాండురంగా

57 నీ రాక మంచిదనక - దుష్టజన -
నికరంబు లోర్వలేక
పోరాటమునకు పోక - నపజయము -
పొందరే పాండురంగా.

58 నీభక్తి నట్టి నెట్టి - పలుమారు -
నిన్ను దూషించినట్టి
నీభజన జెరిచినట్టి - ఖలు లెల్ల -
నిలిచిరే పాండురంగా

59 న్యాయ్యంబు దెలిసియుండి - న్యాయ్య ము -
న్యాయ్యముగ జేయుమొండి
కొయ్య యనిపించుకొనదే - నీభక్త -
కోటిలో పాండురంగా.

60 లక్షణంబులు దెలిసియు - న్యాయ్యంబు -
లలితగతి నడుపలేక
పక్షపాతాత్ములైన - వా రెల్ల -
పాడైరి పాండురంగా.

61 దుష్టనాశకుడ వనియు - శిష్టసం -
దోహరక్షకుడ వనియు
స్పష్టమయ్యెను జనులకు - మత్తిగుంట -
సర్వేశ పాండురంగా.

62 శృంగారదేహరంగా నానము -
స్కృతి నీకు పాండురంగా
రంగత్కృపాంతరంగా - రుక్మిణీ -
రమణ జై పాండురంగా

శ్రీ మ ద్రా మా య ణ ము

బా ల కాం డ ము

63 దశరథాత్మజుడ వయ్యు - ఘోరమగు -
తాటకిని మర్దించియు
కుశికజుమఖము గాచియు - శిలగని ము -
గువ జేయుపాండురంగా

64 అఘరహితుడౌ తపసియు - "మిధిలలో -
అవనిజాకల్యాణము
రఘుపతీ"యన వెడలితీ - కల్యాణ -
రాముడన పాండురంగా.

65 శివునిచాపమును ద్రుంచి - రమణియా -
సీతను పరిగ్రహించి
భువి భార్గవుని జయించి - సాకేత -
పురి జేరు పాండురంగా.

66 బాలకాండం బిదేరా - నీపాద -
భక్తితో వ్రాసితినిరా
ఆలింపరా శ్రీకరా - శ్రీనివా -
సాఖ్యుండ పాండురంగా.

అ యో ధ్యా కాం డ ము

67 శ్రీరామచంద్రమునకు - పట్టాభి -
షేకంబు దశరథుండు
గౌరవంబుగ నొనర్పఁ - మది నెంచ -
గా విఠల్ పాండురంగా

68 అపుడు మందర కైకకుఁ - దుర్బోధ -
లపరిమితముగ జేయఁగఁ
నృపుని రెండువరంబులఁ - కైక గో -
రెను విఠల్ పాండురంగా.

69 భరతునకు రాజ్య మొసఁగఁ - శ్రీరామ -
భద్రు డడవులకు నేగఁ
వరములను గైక గోరెఁ - దశరథుని -
వరుసగా పాండురంగా.

70 జనకునాజ్ఞను దీర్పగా - లక్ష్మణుడు -
జానకియు వెంట రాగా
చనె నడవులకును వేగ - రాఘవుడు -
జై విఠల్ పాండురంగా

71 జానకీరఘురాములుఁ - సౌమిత్రి -
సహితముగ మునివేషులై
కాన కేగుట భరతుడు - విని యన్న -
గాంచ జనె పాండురంగా.

72 శ్రీరాము గని భరతుడు - కరము ప్రా -
ర్థించి పాదుకలను గొని
భూరిమునివేషధరుడై - సాకేత -
పురి జేరె పాండురంగా.

73 ధారుణీభర మంతను - పాదుకా -
ద్వయముపై నుంచి తాను
జేరె నందిగ్రామముగా - భరతుండు -
శ్రీవిఠల్ పాండురంగా.

74 ఇది యయోధ్యాకాండము - నీపాద -
హితదాసులకు దాసుడగా
యదుకులోద్భవ వ్రాసితిగా - శ్రీనివా -
సాఖ్యుండ పాండురంగా.

అ ర ణ్య కా ం డ ము

75 చిత్రకూటంబు వాసి - రాఘవుడు -
జేరె దా॰ పంచవటికి
చిత్రముగ దశవదనుడు - గొనిపోయె -
సీత నట పాండురంగా.

76 జనకపుత్రికను వెదుకగా - వనములో -
జని జటాయుని గాంచెగా
యినజుతో మైత్రి వడసెగా - దాశరధి -
యింపలర పాండురంగా.

77 ఆరణ్యకాండ మనగా - వ్రాసితిని -
ఆదిమధ్యాన్తరహిత
సూరిసుతపాదసహిత - శ్రీనివా -
సుండ జై పాండురంగా.

కి ష్కి ం ధా కా ం డ ము

78 సురరాజసుతుని జంపి - కిష్కింధ -
సుగ్రీవునకు నొసంగి
హరి గడపె కాల మచట - వర్షబుతు -
వౌట జై పాండురంగా.

79 వర్షబుతు వరిగినంత - యినజుండు -
వచ్చి రామునికి మ్రొక్కి
హర్షమున సీతమ్మను - వెదుకవలె -
ననుకొనిరి పాండురంగా

80 వనచరుల బంపించెను - రవిసుతుడు -
వైదేహి వెదుకగాను
హనుమ కిడి పంపించెను - ముద్రికను -
హరి తాను పాండురంగా.

81 కర మొప్పగఁ వ్రాసితిఁ - కిష్కింధ -
కాండంబు నే సమ్మతిఁ
అరవిందభవసన్నుత - శ్రీనివా -
సాఖ్యుండ పాండురంగా.

సుందరకాండము

82 శంకలే కబ్ధి దాటెc - హనుమ ని -
శ్శంక జానకిని జూచెc
లంక దా నంత కాల్చెc - తిరుగc జ -
లధి దాటె పాండురంగా

83 వానరేశుడు భక్తితో - రామునికి -
వందనం బాచరించి
జానకీవృత్తాంతమును - దెలిపె తా -
సర్వంబు పాండురంగా

84 దానవాంతక వ్రాసితిc - వేడ్క సుం -
దరకాండమును సభక్తిc
శ్రీనివాసాహ్వయుండ - నీపాద -
సేవకుడ పాండురంగా.

యుద్ధకాండము

85 వనచరుల నియమించెను - రాఘవుడు -
వారినిధి బంధింపను
వినయమున శరణుజొచ్చె - రాముని వి
భీషణుడు పాండురంగా

86 వనచరులతో దాటెను - జలనిధిని
వసుధాసుతా కాంతుడు
చని లంక ముట్టడించెc - రక్కసుల -
జంపుటకు పాండురంగా

87 దశకంఠకుంభకర్ణుల్ - పోరాడ -
దలకొన్న సంహరించెగా
దశరథాత్మజుడు సీతగా - చేపట్టి -
ధర్మముగ పాండురంగా

88 భూమితనయానుజులతో - కపులతో -
పుష్పకవిమాన మెక్కి
రామచంద్రము దయోధ్యగా - జేరె గా -
రహించిర పాండురంగా

89 శ్రీవసిష్ఠాదిమునులు - రాజ్యాభి -
షేకంబు రాఘవునకు
గావించి రాజ్యంబ - వైభవము -
గా విరల్ పాండురంగా

90 వరయుద్ధకాండ మనగ - భక్తితో -
వ్రాసితిని వేడ్క జెలగ
ఆరగొండవంశజుండ - శ్రీనివా -
సాఖ్యుండ పాండురంగా

స్తుతి లీలావళి

91 సంసారసాగరంబుగా - దరియింప
సాధనం బొండు గలదే
కంసారి నీదుభక్తి - యనునావ -
గాక జై పాండురంగా

92 నిధి జన్మ మీ దేర్పదు - నీదుస -
న్నిధి జన్మ మీ దేర్పురా
బుధవర్గకల్పభూజా - తరము నిను -
బొగడంగ పాండురంగా

93 అతివ మృత్యుదేవతా - తజ్జనకు -
డా దండధరసదృశుండు
శ్రుతి వీరిసంబంధమా - బంధువులె -
కింకరులు పాండురంగా

94 ప్రాణములు బాసినంత - కింకరులు -
బంధించి దండింతురు
ప్రాణంబు లుండునప్పుడె - బంధువులు -
బాధింతురు పాండురంగా

95 చుట్టాలు కొంగ లనెడి - భాగవత -
సూక్తిని మరువ గగదు
చుట్టాలభ్రమత దీసి - నన్నేటు -
చేకొనవలె పాండురంగా

96 పతిమనసు గుర్తెరింగి - సతతంబు
వర్తించు కోమలాంగి
అతులితంబౌ స్వర్గమున్ - పొందు నిల
హరి విఠల్ పాండురంగా

97 కులము రూపము సుగుణముల్ - గలయట్టి -
కొమ్మలకు కాంతయైనన్
కలుగదా మోక్షపదవి - పురుషులకు -
కమలాక్ష పాండురంగా

98 మగడు పతితుండైనను - నిజభార్య -
మానవతి యైనచోను
తగ స్వర్గసుఖము తాను - చూరగొను -
ధరణిపై పాండురంగా

99 తిన తనకు కూడుండగా - నూరూరు -
తిరిగి డొక్కకు దండిగ
తిని సిగ్గు లేక తిరుగు - జడుడు నీ -
తెలియునా పాండురంగా

100 తాను దుర్లోభిమతియై - పేదలకు -
దానంబు చేయలేక
పూని జేసెడి దాతలన్ - వెకిరించు -
పుణ్యాత్మ పాండురంగా

101 ప్రాయంబున క్షయమురా - బుద్బుద -
ప్రాయంబు కాయంబురా
ఆయుష్య మల్పంబురా - స్థిరము నీ -
పాదమే పాండురంగా

102 అలతుకారాము డపుడు - నీ కేమి -
యర్థం బొసంగె జెపుడు
ఇల నన్ను గావ నిపుడు - దయజూడు -
మెంతయును పాండురంగా

103 భర్తరాలైనయట్టి - యాసక్కు -
బాయి నీ కేమి పెట్టి
ముక్తి పొందెను జెప్పవే - నీదాస్య -
మునగాక పాండురంగా.

కవనవరశింకుయ

104 పలవాటికవినోదరుల్ - దీని గని -
భళి యటంం చనినారురా
సిలుగులఁ బెట్టకుమురా - వారి రె -
క్షింపరా పాండురంగా

ఫలశ్రుతి

105 సంతానరహితులైన - లోకు లిల -
సద్భక్తిసహితు లగుచు
సంతతం బీశతకమున్ - పఠియింప -
సమకూరు పాండురంగా

106 భక్తితో దీని విన్నన్ - ప్రతిదినము -
పఠియించి వ్రాసికొన్నన్
ముక్తి తంగేటిజూన్నా - మనుజులకు -
మురవైరి పాండురంగా.

శ త క స మా ప్త కా ల ము

107 శ్రీమత్స్వభానునామా - బ్దమున కా -
ర్తికశుద్ధదశమివరకు
నీమముగ లిఖయించితిన్ - శతకమును -
నే విఠల్ పాండురంగా

మ ం గ ళ ము

108 మంగళము శ్రీనివాసా - మంగళము -
మరిగుంటపురినివాసా
మంగళము చిద్విలాసా - నీకు జయ -
మంగళము పాండురంగా.

గద్యము

ఇది శ్రీపాండురంగవరప్రసాదలబ్ధకవితావిచిత్ర మల్లెల
గోత్రపవిత్ర అరిగొండవంశసుధార్ణవసంపూర్ణ
రోహిణీకళత్ర వేరమ్మ కాశప్పత్పృతీయ
పుత్ర శ్రీపాండురంగ సరసకవిసం
గీతహరికథాప్రవీణ బిరుదాం
కిత శాంతగుణాధురీణ బుధ
జనోల్లాస శ్రీనివాస
కవి ప్రణీతం బగు
శ్రీమట్టిగుంట
పాండురంగ
శతకము
సంపూర్ణము
శ్రీ శ్రీ శ్రీ

—o—

మంగళము

మధ్యమావతిరాగము - రూపకతాళము

పల్లవి

మంగళంబు పాండురంగ-మంగళము కృపాంతరంగ ॥మం॥

అనుపల్లవి

మంగళంబు కోమలాంగ - మాపతీమనోబ్జభృంగ ॥మం॥

చరణము

దేవ దేవకీనందన - దివ్యకమలదళనయనా
దేవాధిపవినుతసుగుణ - ధీరజనచయావనచణ
భావభవజనకకరుణా - పారావారసుచరణా
కావవే ప్రసన్నవదన - కళ్యాణమయాభరణా
మి. పావనమునిహృదయసదన- బ్రహ్మాండోదరసురదన
జీవలోకజీవనరణ - జితపూర్వామరవిశాన
నావాడవని సనాతన - నమ్మితి నిను గరుడగమన
శ్రీవిలసిలు మట్టిగుంట - శ్రీనివాసకృపాలన ॥మం॥

చంద్రికా ముద్రాశాల, గుంటూరు.

తప్పొప్పుల పట్టిక

పంక్తి	తప్పు	ఒప్పు
2	రొమ్ములకు కాంతగ్గైనన్	రొమ్ము కులకాంతయ్యైనన్

గ్రంథము వలయువారిక్రింది అడ్రెసుకు వ్రాసికొనవలెను :-

ఆరిగొండ శ్రీనివాసకవి,

మట్టిగుంట,

ఏర్పేడుపోష్టు,

చిత్తూరుజిల్లా.

13 512